సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్
శుక్రవారం 12 ఏప్రిల్ 2024 | పేజీలు : 11

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

### రంజాన్ వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) ః పవిత్ర రంజాన్ పర్వ దినాన్ని పురస్కరించు కొని గురువారం 17 వార్డు కౌన్సిలర్, తెలంగాణ హజ్ కమిటీ సభ్యురాలు ఫైమినబేగంకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన రంజాన్ ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నామరూపాల్లేకుండా...

## నాగిరెడ్డి కుంటను తవ్వేస్తున్న రియల్టర్లు





కుంటను తవ్విన దృశ్యం

- కలెక్టర్ గారూ... ఇక్కడొక్క కన్నెయ్యరా..!
- ఈ అక్రమ తవ్వకాలు ఆపి మా చెరువును కాపాడరా..?
- జనగాం గ్రామంలో రియల్ జలగ ఆగడాలు
- నాడు సర్వే నెంబరు 182, 185లలో 19.22 గుంటల విస్తీర్ణంలో వెలసిన చెరువు
- అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకోని సంబంధిత అధికారులు
- గ్రామానికి తలమానికంగా ఉన్న చెరువుపై అక్రమార్కుల కన్ను
- ఉన్నతాధికారులు స్పందించాలని స్థానికుల డిమాండ్

పెద్దేముల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్11) ః పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో నాగిరెడ్డి కుంట చెరువు కట్టను భారీ యంత్రాలతో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి తవ్వేస్తున్నాడు. ఆ వ్యాపారి ఆడిందే ఆటగా... పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు.

3లో

## కాసాని విజయాన్ని... కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం



- చేవేళ్ళలో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- పార్టీ మారిన నాయకులకు చేవేళ్ల గెలుపుతోనే సమాధానం చెబుదాం
- 13న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి
- కందుకూరులో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో...
- మాజీ విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) : చేవేళ్ళ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలుపించుకుని కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్ అధ్యక్షతన కందుకూరు మండల ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో సబితారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... బీఆర్ఎస్ కార్యకర్తలు కసిగా ఉన్నారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలవడానికి విశేష కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. చేవేళ్ళ అభ్యర్థి జ్ఞానేశ్వర్ స్వాభిమాని, రాజకీయ అనుభవజ్ఞుడు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జిల్లా పరిషత్ చైర్మన్‌గా విస్తృతంగా సేవలు అందించారని, ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టారని గుర్తు చేశారు. కేసీఆర్ సౌమ్యుడైన బీసీ నాయకుని గుర్తించి పార్లమెంట్‌కు అవకాశం కల్పించారని అన్నారు. రాష్ట్రంలో ఎవరు గుర్తించని నాయకులు విశ్వేశ్వర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డిలకు ఎంపీలుగా అవకాశం కల్పిస్తే నమ్మకం ద్రోహం చేసిన పార్టీ ఫిరాయించారని ఆరోపించారు. నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసుకవచ్చారో వారిని నిలదీయాల్సిని అవసరం బీఆర్ఎస్ కార్యకర్తలకు ఉందని అన్నారు. సబితా రెడ్డి పార్టీ మారుతారని కార్యకర్తలను గందర గోళం సృష్టిస్తున్నారని అటుంటి ఆలోచన లేదని విజన్ ఉన్న నాయకుడు, ప్రజలకోసం పరితపించే నాయకుడు కేసీఆర్‌కు అండగా నిలబడుతానని స్పష్టం చేశారు. ఒక నాయకుడు సబితమ్మను తుక్కుతుక్కుగా ఓడిస్తాని చెప్పి ఆయనే తుక్కు అయిపోయారని హెద్దేవా చేశారు. మహేశ్వరం ప్రజల అభిమానం ఉన్నంత వరకు నేను ఇక్కడే ఉంటానన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి

మిగతా 2లో

### రంజిత్ రెడ్డి విజయం కోసం

## ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### పార్టీ శ్రేణులకు కందుకూరు జెడ్పీటీసీ జంగారెడ్డి విజ్ఞప్తి



బాలాపూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) : చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి జడ్పిటిసి బొక్క జంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కిచ్చెన్నగారి లక్ష్మ రెడ్డి ఆదేశాల మేరకు బడంగ్పేట్ ఇన్చార్జి బొక్క జంగారెడ్డి మున్సిపల్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త నాయకుడు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుక ఇవ్వాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాళ్లగూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చాడ లోకేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గట్టు బాలకృష్ణ, కూరపాటి అమృత నాయుడు, వరుణ్ రెడ్డి, సూర్ణ గంటి విజయ్ కుమార్,

మిగతా 2లో

# కాసాని విజయాన్ని... కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం

**మొదటిపేజీ తరువాయి...** కార్యకర్త నా గెలుపుకోసం ఎంతో శ్రమించారో ఇప్పుడు తానే అభ్యర్థి అని ప్రతి ఇంట్లో బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసే విధంగా కష్టించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభద్రతో ఉందని గడిచిన 120 రోజులలో ప్రజలకు ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాని, రెండు లక్షలరైతు ఋణమాఫీ ఎక్కడ, ఉచిత కరెంట్ లేదు, మహిళలకు 2500 ఇవ్వలేదని 6 గ్యారంటీలు, 420 హామీలు ఎమయ్యాయని ప్రశ్నించారు. త్రాగునీరు లేక మహిళలు బిందెలు తీసుకుని వీధుల్లోకి వస్తున్నారని, కరెంట్ లేక రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుంది కాని ప్రభుత్వం 500 బోనస్ ఊసే లేదని ఆమె అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పోయాక ప్రజలు బాధ పడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమస్యలకోసం పోరాటం చేయాలంటే బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో ఉండాలని తెలిపారు. చేవేళ్ళ పార్లమెంట్‌లో బీజేపీ కంటే 3 లక్షల ఓట్లు ఆధిక్యంలో ఉన్నామని, కాంగ్రెస్ కంటే 1 లక్ష 50 ఓట్లు ఆధిక్యంలో ఉన్నామన్నారు. రికార్డు స్థాయిలో చేవేళ్ళ పార్లమెంట్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలువబోతున్నారని అన్నారు. కార్యకర్తలు, నాయకులు గ్రామాలలో ఇంటికికి తిరిగి బీఆర్ఎస్ గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు వివరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల విఫలం ప్రజలు తెలపాలని సబితారెడ్డి దిశానిర్దేశం చేశారు.

★నియోజక అభివృద్ధి నిధులకు ఎంతకైనా పోరాడుతా: చట్టం ప్రకారం నియోజకవర్గం అభివృద్ధికి వచ్చే నిధులు ఎంతైకనా పోరాడుతానని అన్నారు. అభివృద్ధికి ఆటకం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోమమని తెలిపారు.

★ కందుకూరులో మెడికల్ కళాశాల, ఆసుపత్రిని రద్దు చేస్తామంటే బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహనికి గురి కాక తప్పదని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలోరాష్ట్ర ఎస్సీ కమీషన్ మాజీ సభ్యులు చిలుకమర్రి నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, నియోజకవర్గం ఉపాధ్యక్షులు లక్ష్మీ నర్సింహరెడ్డి, ఆనేగౌని అంజయ్య గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, నియోజకవర్గం లీగల్ సెల్ కన్వీనర్ జగన్ మోహన్‌రెడ్డి,ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, రాములు,సురేష్, ఇందిర దేవేందర్, మాజీ సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, గోవర్ధన్, నరేందర్ గౌడ్, వై.శ్రీనివాస్, కాకి ఇందిరమ్మ, నాయకులు మేఘనాథ్‌రెడ్డి, దామోదర్ గౌడ్, పొట్టి ఆనంద్, సామ మహేందర్‌రెడ్డి,ప్రకాష్ రెడ్డి, ఎస్.శేఖర్‌రెడ్డి, యాదయ్య, ప్రవీణ్ నాయక్, శేఖర్ గుప్తా, బర్కం వెంకటేష్, సామయ్య, కార్తిక్, దీక్షిత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రామకృష్ణ ,ఏ. నరేష్, మండల కృష్ణ,ఉదయ్, రాకేష్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయాలు నేటితరానికి స్పూర్తి

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడుతూ... మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచిన మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను నేటితరం స్పూర్తిగా తీసుకొని మహిళా విద్యకు పెద్ద పీట వేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, మహాత్మా జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిబా పూలే అని, ఆయన దేశానికి ఎన్నో సేవలు అందించారని, వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, జ్యోతి రావు పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని తెలిపారు. కుల, లింగ వివక్షకు తావు లేకుండ విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిబా పూలే ఆలోచన విధానాన్ని అందరు స్పూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఆయన సహచరి సావిత్రి బాయి పూలేకు గురువుగా మారి ఉన్నత విద్యావంతురాలిగా తీర్చిదిద్ది, ఎంతో మంది మహిళలకు సావిత్రి బాయిచే విద్య నేర్పించారని, చరిత్రలో సావిత్రిబాయి మొట్టమొదటి మహిళా ఉపాద్యాయురాలిగా నిలిచి పోయారని తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను పూర్తి చేసే క్రమంలో ప్రతి ఒక్కరు పునరంకితం కావలసిన అవసరం ఉందని అన్నారు. బాలికలకు, మహిళలకు చదువుకునేందుకు ప్రత్యేకంగా పాఠశాలలను నెలకొల్పారని ఈ విషయంలో ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని, కులవివక్షకు వ్యతిరేకంగా, మహిళలకు అండగా ఉంటూ ప్రస్తుతం అందరికీ విద్యను అందించేందుకు కృషి చేసిన ఘనత మహాత్మా జ్యోతిబా పూలేకు దక్కుతుందని అన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ఆయన చేపట్టిన సంస్కరణలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, బిసి సంక్షేమ అధికారి విమల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# రంజిత్ రెడ్డి విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** బిమిడి చంద్రపాల్ రెడ్డి, దుగింపూడి అరుణ్ రెడ్డి, నాయన చారి కుమార స్వామి, సుదర్శన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్,పి. ఆనంద్ రెడ్డి బంగారి అశోక్, వెంకటేష్, శ్రీశైలం, చిన్న కొమరయ్య, మహేష్, బంగారు ఐలయ్య, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, వీరా రెడ్డి, కొలన్ విగ్నేశ్వర్ రెడ్డి, బొమ్మకూరు ప్రశాంత్ కుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11) : మహిళ అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్ జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీకి చెందిన శ్రీ పెరియా శ్రవణ్ కుమార్ అతని భార్య పెరియా పావని వయస్సు 40సంవత్సరాలు. 2002 సంవత్సరం నుండి శ్రీరామ కాలనీలో నివాసం ఉంటున్నారు. అతని భార్య శ్రీరామ కాలనీలోని సింఘానియా ఫుడ్ కంపెనీ లో పనికి వెళ్లి వస్తూ ఉంటుంది. ఈ నెల 26న సుమారు ఎనిమిది గంటలకు అతని భార్య పనికి వెళ్లి, పని లేకపోవడంతో అదే రోజు 9 గంటలకు ఇంటికి తిరిగి వచ్చింది.అతని భార్య తన కంపెనీ సహోద్యోగి 400 రూపాయలు ఇవ్వాల్సి ఉందని వెళ్లి అడుగుతానని ఆమె భర్త శ్రవణ్ కుమార్ కు చెప్పి ఇంటి నుండి వెళ్ళింది. కానీ ఆమె ఇప్పటికీ ఇంటికి తిరిగి రాలేదు. ఆమెకు కల్లు తాగే అలవాటు ఉందని,ఇంతకుముందు కూడా ఆమె ఇంటి నుండి బయటకు వెళ్లి 15 రోజుల తర్వాత తిరిగి వచ్చేదన్నాడు.కాబట్టి మునుపటిలాగా తిరిగి వస్తుందని ఊహించాడు. అలాగని తాను ఎవరిపైన ఫిర్యాదు చేయలేదు.ఆమె గురించి అన్ని ప్రదేశాలలో వెతికాడు కానీ ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కాకి సదానంద్‌కు డాక్టరేట్



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) : సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామానికి చెందిన కాకి సదానంద్‌కు గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. నగరంలో రవింద్ర బారతిలో డేస్ప్రింగ్ ఇంటర్నాషనల్ యునివర్సిటీ ఆధ్వర్యంలో వైస్ చాన్సలర్ డాక్టర్ అమోస్ చేతుల మీదుగా అందుకున్నట్లు గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫైండర్ డాక్టర్ వైఎస్.చిన్నారావు, యునివర్సిటి ప్రొసెర్లు, చేయూత ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బాదిత కులుంబానికి డ్రైవర్ యూనియన్ ఆర్థిక సాయం

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) : మండల పరిదిలోని మాధాయిపల్లి గ్రామానికి చెందిన రాఘవేందర్ గౌడ్ ఇటివల మృతి చెం దాడు. తోటి డ్రైవర్ మృతి చెందడంతో స్పం దించిన మాదాయిపల్లి గ్రామ డ్రైవర్ యూని యన్ సభ్యులు గురువారం రాఘవేందర్ గౌడ్ కుటుంబాన్ని పరమార్శించి బాదిత కుటుంబా నికి తమ వంతు సహాయ సాకారాలు అంది ంచాలన్న సంకల్పంతో డ్రైవర్ యూనియన్ ద్వార 65వేల రూపాయలు ఆర్థిక సాయంగా మృతుడు రాఘవేందర్‌గౌడ్ భార్య గీతకు అం దజేశారు. కష్ట కాలంలో ఉన్న కుటుంబానికి తోటి డ్రైవర్లు సహకారం అందిచడంతో గ్రామ స్తులంతా ప్రశంసించారు.

# మహాత్మజ్యోతి బాపూలే ఆశయాలను సాధించాలి

## కందుకూరులో పూలే జయంతి ఉత్సవాలు







కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) : కుల వివక్షకు వ్యతిరే కంగా పోరాడిన మహానుబావుడు,స్త్రీలు చదువుకోవల్సిందేనని పట్టుబట్టి ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త బడుగుబలహీనా వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబా పూలే బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కొర్వి సురేందర్ ముదిరాజ్ పూలే 198వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో గురువారం యువజన సంఘాల ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. బీసీ జనచైతన్య వేదిక స్టేట్ మీడియా కన్వనర్ ప్రశాంత్ యాదవ్, ఉస్మానియా యునివర్సిటి నాయకుడు కొర్వి బాలకృష్ణ ముదిరాజ్‌లు మాట్లాడుతూ.... పూలే నిమ్నజాతి కులాలను త్రాగునీటికోసం బావిదగ్గరకు రానిచ్చేవారుకాదని,భర్త చనిపోతే భార్యను కూడా చితిలో వేసేవారని,దానిని నిర్మూలించడానికి సతీ సహగమనం పోరాటం చేశారన్నారు.ఆదిపత్యమూలాలను ప్రశ్నిస్తు,భారత దేశంలో సామాజిక అసమానతలు తొలిగించ డానికి ఎంతో కృషి చేశారని అన్నారు. బడగుబలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని ఈసందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాకి రాములు, యాదవ సంఘం అధ్యక్షులు పస్పుల పర్వతాలు యాదవ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అంజయ్య ముదిరాజ్, మడల ప్రధానకార్యదర్శి జం గయ్య ముదిరాజ్, మహేందర్,గుంద్ర సుధాకర్‌రెడ్డి, వీరస్వామి, మన్నే సురేందర్, గణేష్, మదన్‌మోహన్, అంజయ్య గౌడ్, మైపాల్ గౌడ్, లక్ష్మయ్య, నర్సింహ, అజయ్ ముదిరాజ్, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంద నర్సింహ, డిల్లీ శివకుమార్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

★ తిమ్మాపూర్ గ్రామస్తులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. కార్యక్రమంలో మంద యాదగిరి, డప్పు సురేష్, నల్ల కిషన్, సొంటె జంగయ్య, మంద మచ్చేందర్, నల్ల శేఖర్, డప్పు రమేష్, నల్లయకృష్ణ, నల్ల కిరణ్, మహిపాల్, తది తరులు పాల్గొన్నారు.

★ మహాత్మజ్యోతిబా పూలే 198వ జయంతిని పురస్కరించు కుని కందుకూరు మండల కేంద్రం పాషా నరహరి స్మారక భవ నంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలు అర్పిం చారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామచందర్ మాట్లాడుతూ... నిమ్మవర్గాల ప్రజలలకు చదువు కునే హక్కును కల్పించిన మహానీయుడు పూలే అని కొనియా డారు. కార్యక్రమంలో అంకగళ్ళ కుమార్, నాయకులు రాయి కంటి శేఖర్, గాదె సత్తయ్య, అంజయ్య, రామచంద్రయ్య,రాజు, ఎం.చెన్నయ్య, సుజాత, మమత, తదితరులు పాల్గొన్నారు.

# పూలేకు జోహార్లు అర్పించిన తీగల కృష్ణారెడ్డి



బాలాపూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) : సంఘసంస్కర్త బడుగుల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసిన జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజక వర్గం సరూర్నగర్ పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి పూలమాలవేసి ఘనంగా జోహార్లు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దీపా భాస్కర్ రెడ్డి, వీరా బాలకృష్ణ, ఆకుల అరవింద్ కుమార్, ఎన్. ధనరాజ్ గౌడ్, పున్నా గణేష్, నేత బండి మధు సూదన్ సిలువేరు వెంకట్ గౌడ్ వి ఎస్ ఎన్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సార్...
# మా చెరువును కాపాడండి





- జనగాం గ్రామంలో కనుమరుగై పోతున్న నాగిరెడ్డి కుంట
- సర్వే నెంబరు 182, 185లో 19 :22 గుంటల విస్తీర్ణంలో వెలసిన గొలుసుకట్టు చెరువు
- అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకోని సంబంధిత అధికారులు
- గ్రామానికి తలమానికంగా ఉన్న చెరువుపై అక్రమార్కుల కన్ను
- నామరూపాలు లేకుండా మింగేసే ప్రయత్నం చేస్తున్న కొందరు వ్యక్తులు

పెద్దేముల్,మేజర్న్యూస్(ఏప్రిల్11): పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో నాగిరెడ్డి కుంట చెరువు కట్టను భారీ యంత్రాలతో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి తవ్వేస్తున్నాడు. ఆ వ్యాపారి ఆడిందే ఆటగా పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. అక్రమార్కుడికి సంబంధిత అధికారులు కూడా సహకరిస్తున్నారు. ఎవరైనా అడ్డుగా వెళితే వారిని బెదిరించడం, అధికారులకు తన వాక్ చ్చాతుర్యంతో అబద్దాలు చెప్పి మభ్య పెట్టడం లాంటి పనులు చేసి, ప్రభుత్వ భూములను సైతం కబ్జా చేసి అమ్ముకున్న వ్యక్తి, అంతే కాకుండా.. అప్పట్లో చెరువు కట్ట పగలగొట్టే ప్రయత్నం చేసినప్పుడు గ్రామస్థులు అడ్డుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కుడా చేశారు. ఆ కేసు నుండి కుడా చాకచాక్యంగాగా బయట పడ్డాడు. అయినా తన అలవాటు మార్చుకోకుండా చెరువును ఏ విధంగనైనా తను మొత్తనికి స్వంతం చేసుకోవాలి అనే కుటిల బుద్ధితో తనకు శిఖం పట్టా ఉన్న దాన్ని పట్టా భూమిగా రెవిన్యూ రికార్డుల్లో మార్పించుకొన్నాడు. 4 సంవత్సరాల క్రితం అలుగు పగలగొట్టాడు. అప్పుడు కొందరు రైతులు అడ్డుకోవడంతో ఊరుకొని మళ్ళీ ఇప్పుడు అసలు చెరువు కట్టనే లేకుండా చేయాలని చూస్తున్నాడు. ఒక పక్క ప్రభుత్వం త్రాగు,సాగు కు నీటి ఎద్దడి లేకుండా చేసే ప్రయత్నంలో ఉంటే ఈ వ్యక్తి మాత్రం ఇలాంటి అక్రమాలకు పాల్పడుతూ స్థానిక ఎమ్మెల్యే పేరును వాడుకొని ఆ ఎమ్మెల్యే ను సహితం ప్రజల



దృష్టిలో చెడ్డ వ్యక్తిగా ముద్ర వేయించే ప్రయత్నం చేస్తున్నాడు. ప్రస్తుత తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సౌమ్యుడు మంచి వ్యక్తి పేద ప్రజల మనీషిగా మంచి పేరును కలిగి ఉన్నాడు. ఇలాంటి వ్యక్తులకు సహకరిస్తే ఒక మంచి వ్యక్తి పై మచ్చపడే ప్రమాదం కుడా లేకపోలేదు. ఈ నాగిరెడ్డి కుంట ఒక గొలుసుకట్టు చెరువు దాని పైననే పటేల్ చెరువు ఉండేది. ఆ చెరువు కూడా కనుమరుగపోయి ఇప్పుడు పట్టా సాగు భూమిగా కొనసాగుతోంది. అది కుడా వాళ్ళ కుటుంబ సభ్యుల పేర్ల పై పట్టా కలిగి ఉన్నారు. ఈ నాగిరెడ్డి కుంటను కుడా కట్ట తవ్వేసి నామ రుపాలు లేకుండా చేసేందుకు ప్రయత్నం జరుగుతుంది. సదరు వ్యక్తికి చాలా భూమి కలిగి ఉన్నా కానీ 7 బిజి పేస్ లొ తన తల్లి పేరిట సర్వే నెంబర్ 151 లొ రెండు ఎకరాల లావుని పట్టా పొందాడు. ఆ భూమిని సైతం అమ్ముకొన్నాడు. కావున జిల్లా కలెక్టర్ సార్ ఇప్పటికైనా స్పంధించి సదరు నాగిరెడ్డి కుంటను పర్యవేక్షించి ఆ వ్యక్తి చెప్పే అబద్దపు మాటలను పరిగణలోకి తీసుకోకుండా గ్రామానికే తలమాణికంగా ఉన్న నాగిరెడ్డి కుంటను కాపాడాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.



కుంటను తవ్విన దృశ్యం.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ గండు రవీందర్



జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీఎస్పి నాయకులు.

వికారాబాద్,మేజర్న్యూస్(ఏప్రిల్11):మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ గండు రవీందర్ తెలిపారు. పీడిత ప్రజల విముక్తి ప్రదాతల జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి కార్యక్రమాన్ని ధర్మ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 90% ప్రజల విద్య కోసం, స్త్రీల విద్య కోసం పాఠశాలలు ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి రోజున ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి, భారతరత్న అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీసీ,ఎస్సీ.ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన స్పీకర్, ముఖ్యమంత్రి ఉన్న వికారాబాద్ జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతి రావ్ పూలే విగ్రహం లేకపోవడం సిగ్గు చేటని ఆయన ఎద్దేవ చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావ్ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నిత్యం పని చేయాలని కోరారు. మహనీయుల ఆశయ సాధన కోసం నిత్యం బీసీ,ఎస్సీ,ఎస్టీ విద్యావంతులు తమ జ్ఞానం, డబ్బు, సమయం ద్వారా సమాజంలో విప్లవాన్ని తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కో కన్వీనర్లు మంగలి నరేష్, యాదగిరి, వెంకటేష్, మల్లికార్జున్, శ్రీనివాస్ వివిధ మండల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

- ముస్లిం సోదరులకు రాజకీయ నాయకుల శుభాకాంక్షలు



కుల్కచర్ల, మేజర్న్యూస్ (ఏప్రిల్11): పవిత్రమైన రంజాన్ పర్వదినం మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి,మనలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర,సోదరీమణులం దరికీ రంజాన్ పండుగ సందర్భంగా రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వికసిస్తుంది

- పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్
- బీజేపీలో చేరిన కీసర లోని పలు పార్టీల నాయకులు



కీసర,మేజర్ న్యూస్(ఏప్రిల్,11):మేడ్చల్ జిల్లా కీసర బీజేపీ మండల అధ్యక్షుడు దేశం మల్లేష్ గౌడ్ అధ్యక్షతన కీసర లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో వివిధ పార్టీల నేతలు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.ార్టీలోకి వివిధ పార్టీల నేతలు..రామిడి రాజశేఖర్ రెడ్డి, పుంద్రు మల్లేష్,పోషయ్య, మచ్చాని కృష్ణ యాదవ్,డి.కొండల్ గౌడ్,టి.కృష్ణ,ఎం.మహేష్,ా క.రవి,ఎం. నర్సింహలను ఈటెల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి ఈటెల మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం అన్ని రంగాల్లో వికసిస్తుందని, భారతదేశాన్ని ప్రపంచదేశాల్లో అగ్రగామిగా, విశ్వగురువుగా నిలబెట్టాలనే సంకల్పంతో బీజేపీ పార్టీ పని చేస్తుందని, కాంగ్రెస్ కీ ఓటు వేస్తే సోనియా, సోనియా గాంధీ పిల్లలు బాగుపడతారని, బీఆర్ఎస్ కీ ఓటు వేస్తే కేసిఆర్ కుటుంబం బాగుపడుతుందని, బీజేపీ కి ఓటు వేస్తే మాత్రం భారతదేశ పిల్లలు అందరూ బాగుపడతారని అన్నారు. తెలంగాణాలో ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో కాంగ్రెస్ పైన ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయారని అన్నారు. ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన తర్వాత కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను గాలికి వదిలి, ఎన్నికల మేనిఫెస్టోను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని, బీఆర్ఎస్ కాంగ్రెస్ రెండు తోడు దొంగలే అని, ఆ రెండు పార్టీల ఎజెండా కమిషన్లు, కుంభకోణాలు, కబ్జాలు చేసి దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాయని ఎద్దేవా చేశారు. నరేంద్ర మోడీ గారి పరిపాలనలో ఒక్క అవినీతి కూడా జరగలేదని, ఈ పదేళ్లలో ఎన్నో విప్లవాత్మక విజయాలు సాధించామని హిందువుల ఏళ్ల నాటి కల బాల రాముని అయోధ్యలో ప్రతిష్టించి ప్రపంచ దేశాలను భారత్ వైపు చూసేలా చేసిన ఘనత బీజేపీ పార్టీదన్నారు. అలాగే 370 ఆర్టికల్ రద్దు, మహిళా రిజర్వేషన్ బిల్, త్రిబుల్ తలాక్ రద్దు, కామన్ సివిల్ కోడ్, తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా ప్రకటించిన ఘనత కూడా బీజేపీదే అన్నారు. అంతేకాకుండా పేదోడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలనే సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. తెలంగాణలో అధిక స్థానాలతో పాటు ఇందూర్ లో కూడా మరోసారి కాషాయ జెండా ఎగరడం పక్కా అని, అర్బన్ లో అత్యధికంగా లక్ష ఓట్లు సాధిస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. ఘర్ వాపసి లో భాగంగా తిరిగి బీజేపీ పార్టీలో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల రెడ్డి,భోగారం ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,బిజెవైఎం ఉపాధ్యక్షుడు నల్ల వెంకట్ రెడ్డి,కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ రెడ్డి,మెట్టు కృష్ణ యాదవ్,చినింగని సుధాకర్,మెట్టు మహేందర్ యాదవ్,సిహెచ్.సత్యనారాయణ, చంద్రమౌళి చారి, జి ఐలయ్య యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) : మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారము మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఆమనగల్లు మండల కేంద్రంలో ని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీల విద్యకు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం చేసి, జనాభా ప్రతి పాదికన ఉద్యోగాలు ఇవ్వాలని బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వస్పుల జంగయ్య, జగన్, గుర్రం కేశవులు, యాట నర్సింహా, బిచ్చ నాయక్, వస్పుల శ్రీశైలం, బిక్యా నాయక్, సురేష్, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పట్నంలో ఘనంగా రంజాన్ వేడుకలు



ఇబ్రహీంపట్నం, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) రంజాన్ పర్వదిన పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి చెరువు కట్ట సమీపంలో ఉన్న దర్గా వద్ద ప్రార్థన మందిరంలో ముస్లిం మతపరంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్ననారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, రాజకీయవేత్తలు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## తుర్కయంజాలు మాల కుల సంఘం నూతన అధ్యక్షులుగా చెవుల ధశరథ్



తుర్కయంజాలు, మేజర్‌న్యూస్, (మార్చి 11) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాల కుల సంఘం నూతన కమిటీని గురువారం నాడు ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చెవుల దశరథ్ నియమితులు కాగా... గౌరవ అధ్యక్షులుగా ఓనమాల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా ఓనమాల వేణుగోపాల్, కడారి శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి తావుల శ్రీనాథ్, కోశాధికారి చెవుల నరేందర్, సంయుక్త కార్యదర్శి ఓనమాల చక్రపాణి,చెవుల వంశీ, రావుల యాదయ్య, గౌరవ సలహాదారుడు తావుల జగన్, కమిటీ సభ్యులు చెవుల విష్ణు, ఓనమాల బలరాం, చెవుల నవీన్, కడారి కిరణ్, రాంప్రసాద్, వినోద్,సాయికృష్ణ, భాస్కర్, అశోక్, గణేష్, శ్రీకాంత్ లను సంఘనీ, సభ్యులు,పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చెవుల దశరథ్ మాట్లాడుతూ మాల సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.

# రంజాన్ వేళ ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు







యాచారం, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) : ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు పవిత్రమైనది భావించే రంజాన్ పండుగ యాచారంలో సందడిగా సాగింది. గత నెల రోజులుగా ఉపవాస దీక్ష నిర్వహించి... ప్రత్యేక ప్రార్థ నలు చేసే రంజాన్ మాసం ఉపవాస దీక్షలు గురు వారంతో ముగిసాయి. ఈ సందర్భంగా... రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్వీయ క్రమశిక్షణ, దానధర్మాలు చేయడం, సమయపాలన పాటించడం, మద్యం సేవించడం, జూదమాడటం, బ్రహ్మచర్యం నిర్వహించడం, ఇతరులకు సహాయం చేయడం, చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రతిరోజు ఉదయం నుంచి. సాయంత్రం వరకు ఉపవాస దీక్షలో ఉం టూ... రోజుకు ఐదుసార్లు మసీదులలో ప్రత్యేక ప్రార్థ నలను నిర్వహిస్తారు. ఈ పండుగ ఉద్దేశం తీపిని చేసుకున ఒకరినొకరు ఈద్ ముబారక్ అంటూ శుభా కాంక్షలు తెలుపుకుంటారు. ఈ పండుగ యాచారం మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.

***రంజాన్ శుభాకాంక్షలు : జాన్ వెస్లీ***

చింతపట్ల గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరయ్యారు. అనం తరం ఆయన మాట్లాడుతూ... హిందూ ముస్లిం కలిసి ఉం డాలని.. సమాజంలో మార్పు కోసం ప్రయత్నం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆలంపల్లి నరసింహ. జంగయ్య. పి వెంకటయ్య. అర్చన నరసింహ. సిహెచ్ సత్యం. మెతుకుపల్లి రమేష్. మస్కు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

***చింతపట్లలో ప్రత్యేక భోజనాలు***

రంజాన్ పండుగ సందర్భంగా చింతపట్లలోని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముస్లింలకీ రంజాన్ శుభాకాం క్షలు తెలిపారు. మసీదులో ప్రత్యేకంగా ముస్లింలతో కలిసి భోజనాలు ఏర్పాటు చేశారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో చేయాలని డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్షుడు మస్కు రూపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ అధ్యక్షుడు ఆసీజ్. జాంగిర్. ఇబ్రహీం. షాహిద్. కరీం. యూసుఫ్. మబ్బుల్. పాషా. ఇమామ్ నాసిం. డివైఎఫ్ఐ కమిటీ సభ్యులు నందిగామ వంశీ. అనిల్. సల్మాన్. సమీర్. బన్నీ .మజ్ను తదితరులు పాల్గొన్నారు.

***మహనీయుల యాదిలో***

ఈ పర్వదినం సందర్భంగా నజిక్ సింగారంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావుల విగ్రహాలకు ముస్లింలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చౌరస్తాలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సోయల్. బురాన్. జావీద్. హైమద్. హమీద్. జలీల్. సర్దార్. గౌస్. యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం

# భవనానికి మోక్షమెప్పుడు.?

- దళితులకు ఇచ్చిన హామిలన్నీ నీటి మూటలేనా.?
- ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ భవనం పూర్తయ్యేదెన్నడు
- నియోజకవర్గం దళితుల ఆశలన్నీ అడియాశలాయే
- అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన అంబేద్కర్ భవన ప్రాంగణం



ఇబ్రహీంపట్నం, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11): నియోజ కవర్గంలో దళితులకు ఇచ్చిన హామీలు అడియాశలు గానే మిగిలిపోవడంతో దళితులందరూ నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్ర హీంపట్నం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబ ేద్కర్ విజ్ఞాన కేంద్ర భవనం నిర్మిస్తామని 2018వ సంవత్సరంలో 60లక్షల రూపాయలతో అప్పటి ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తో పాటు పలువురు మంత్రులు ప్రజా ప్రతినిధులు హంగు ఆర్భాటంతో శంకుస్థాపన చేశారు. నాటినుండి నేటి వరకు నిర్మాణ పనులు మా త్రం నత్త నడకన సాగడమే కాక అసాంఘిక కార్య క్రమాలకు అడ్డాగా మారి దిష్టి బొమ్మలాగా దర్శనమి స్తున్న పట్టించుకునే నాధులే కరువయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన ని ర్మాణ పనులు జరగాక పోవడంతో భవనం నిర్మా నుష్యంగా మారడంతో తాగుబోతు దారులకు అడ్డాగా మారింది. నియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతిని దులు పాల్గొని దళితుల అభివృద్ధిపై అబద్ధపు ప్రసంగా లు చేసి అప్పటి మందం ముఖం చాటేస్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలోని దళిత యువతి యువకులను చైతన్యపరచడానికి నూతన భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన కాంట్రాక్ట్ నిర్లక్ష్యం వల్ల నిర్మాణ పనులు కొనసాగడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నాటికైనా భవనం పూర్తి అయ్యేనా అని దళితులు సందేహం వ్యక్తం చేస్తు న్నారు. భవన నిర్మాణ పనులు శంకుస్థాపన చేసి 6సంవత్సరాలు గడిచిన నేటి వరకు నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో దళితులలో నిరాశ నెలకొంది. మున్సిపల్ అధికారుల అలసత్వం, కాంట్రాక్టు దారుల నిర్లక్ష్యం వల్ల నేటికీ భవనం పూర్తి కాకపోవడంతో దళితులందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో దళితులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచు కోకపోవడంతో నియోజకవర్గం ప్రజలు పాలక ప్రభు త్వాలను విమర్శించక తప్పడం లేదు. నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం పూర్తి అయితే ఈ ప్రాంత యువతి, యువకులను విజ్ఞానవంతు లుగా తీర్చిదిద్దడానికి దోహదపడుతుందని దళిత నేతల ఆశలు ఆవిరిగానే మారాయి. దళితులకు ఇచ్చిన హామీల ప్రకారం అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం భవనం నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం గాని స్థానిక ఎమ్మెల్యే గాని కృషి చేయాలని దళితులు కోరుతున్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పూలమా లు వేసి నివాళులర్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన భవనం గురించి ఏ ఒక్క నాయకుడు ఊసెత్తడం లేదని ప్రజలు అనుకుంటున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభివృద్ధి కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులని పాలకులు మర్చిపోవడం అవివేకానికి నిదర్శనంగా ప్రజలు భావిస్తున్నారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గ అంబేద్కర్ సంఘ సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్ర భవనం పనులు పూర్తి చేయాలని పలుమార్లు ప్రభుత్వానికి, మున్సిపల్ అధికారులను విన్నవించిన నిర్మాణ పనులపై మున్సిపల్ అధికారులు స్పందించ లేదని వాపోయారు. ప్రజా ప్రతినిధులు ఉచిత ప్రసంగాలు మాని విజ్ఞాన భవనం పూర్తి పై చొరవ తీసుకొని దళితుల ఆశయాలు నెరవేర్చాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కన్న కలలను నీరుగారుస్తున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన చిగిరింత



బాలాపూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్పూర్ మసీదులో బడంగ్పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నరసింహారెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం సుల్తాన్పూర్ మసీదులో ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రియాస రాకేష్ సురేందర్ రెడ్డి, సోదరీ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు నీటి ఎద్దడిని ఎదురుకోకుండా నిరంతరం నీటి సరఫరా చేయాలి

● కాగ్నా నది నీటిని ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలి● జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడి



పంప్ హౌస్ ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

తాండూరు,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 11):వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు నీటి యద్దడి ని ఎదురుకోకుండా అధికారులు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. గురువారం నాడు తాండూరు పట్టణ పరిసర ప్రాంతంలోని కాగ్న నది ప్రాంతాన్ని సందర్శించి నీటి పంప్ హౌస్ ల తీరుతెన్నులను తెలుసుకున్నారు.అత్యవసర సమయాల్లో ప్రజలకు త్రాగు నీటిని అందించేందుకు కాగ్నా నది నీటిని వాడుకునేల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మెషీన్ భగీరథ నీరు అనుకోని పరిస్థితిలో నిలిచిపోతే ప్రజలకు ఇబ్బందులు వస్తాయని ఆ ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రత్యనాయంగా కాగ్నా నది నీటిని వాడుకోవాలని ఆయన అన్నారు.

కాగ్నా నదిలో పేరుకుపోయిన చెత్త,చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. కాగ్నా నది ప్రాంతంలో ఉన్న పంప్ హౌస్ లు,పైప్ లైన్ ల పరిస్థితి ఎప్పటికప్పుడు రెడీ గా పెట్టాలని ఆయన పేర్కొన్నారు. మంచి నీటి సరఫరా విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయరాదని అన్నారు.అదనపు కలెక్టర్ వెంట మెషీన్ భగీరథ తాండూరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగేశ్వర్ రావు,డీఈ శశాంక్ మిశ్రా,తదితరులు ఉన్నారు.

# ఘనంగా రంజాన్ (ఈద్–ఉల్–ఫితర్) వేడుకలు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11):

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం కొడంగల్ పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో పండగను జరుపుకున్నారు. కొడంగల్‌లో జామే మస్జీద్ నుంచి ముస్లిం సోదరులు ఈద్గాకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు రంజాన్ విశిష్టతను వివరించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు



ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు

# మతసామరస్యానికి రంజాన్ ప్రతీక

● చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



నారపల్లిలోని అక్రమ్ అలీ నివాసంలో చైర్మన్ కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, తదితర నాయకులు.



ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, తదితర నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 11) : రంజాన్ పర్వదినం లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ, నారపల్లిలో రంజాన్ పండుగ సందర్భంగా గురువారం బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డితో కలసి ఈద్గాలోని ముస్లిం ప్రత్యేక ప్రార్ధణలో పాల్గొని ముస్లీంలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈద్–ఉల్–ఫితర్ వేడుకలను కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్ధనలు, పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సుర్వి రవీందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అక్రమ్ అలీ,

బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు అబ్బవతి నర్సింహా, మోటుపల్లి శ్రీనివాస్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, జిలానీ, నజీర్ ఖాన్, ఆజాం, అన్వర్, సయ్యద్ ఆజాం, పాండు, శ్రీనివాస్, ఇమ్రాన్ ఖాన్, షఫీ ఖాన, హనీఫ్, రామారావు, తదితర నాయకులు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

# తాండూరులో ఘనంగా జరుపుకున్న పవిత్రమైన రంజాన్ పండుగ వేడుకలు

● వేడుకలకు హాజరైన ఎంపీ,ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే తదితరులు



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు.

తాండూరు మేజర్ న్యూస్(ఏప్రిల్ 11): తాండూరు పట్టణంలో గురువారం నాడు పవిత్రమైన రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఉదయం తెల్లవారుజామున నుంచే ఎక్కడ చూసినా ముస్లిం సోదరులతో పండగ వాతావరణం నెలకొంది.తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో గలా ఈద్గాలో ఏర్పాటు చేసిన రంజాన్ వేడుకల్లో ముస్లిం సోదరులతో కలిసి చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి,తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి,తదితరులు ప్రార్థనలు చేశారు. అలాగే పట్టణ సమీపంలోని చెంగేశ్ పూర్ రోడ్డు మార్గంలో గలా ఈద్గాలో కూడా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఎంపీ, ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే,బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద్ పటేల్ తోపాటు నేతలు: అప్పు,అబ్దుల్ రావూఫ్, డాక్టర్ సంపత్,ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ చారి, నర్సింహులు, మసూద్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి

● రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సురేశ్‌కుమార్



రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి గంటి సురేశ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11): రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేశ్‌కుమార్ అన్నారు. గురువారం రైతు సంఘం 88వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న పాలకులపై పోరాటానికి రైతులు సన్నధం కావాలని పిలుపునిచ్చారు. రైతు సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తున్న ఘనత అఖిల భారత కిసాన్ పేరుతో ఆవిర్భవించిన రైతు సంఘానికే దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా డిల్లీ సరిహద్దుల్లో రైతులు చేపట్టన పోరాటానికి నాయకత్వం వహించిన ఘనత ఏఐకేఎస్‌కు ఉందన్నారు. దేశ వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతీ పంటకు మద్దతు ధర కల్పించే విధంగా పాలకులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూగర్భ జలాలు ఎండిపోయి వరి పంట మొత్తం పాడైపోయిందని వాపోయారు. రైతు సమస్యలపై రాబోయే రోజుల్లో పోరాటాలకు రైతులందరూ సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాబ్యానాయక్, భీమేశ్, లక్ష్మీనారాయణ, గణేశ్ రాథోడ్, అనిల్, సంతోష్, రాజు, రామ్‌జీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి



వీబీఆర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11): మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని గురువారం కొడంగల్ పట్టణంలోని వీబీఆర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. కొడంగల్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బీ.వెంకటయ్య, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేవ్‌బాబు, లంబాడి హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్, ఆర్ఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు భీమారాజ్, గౌరవ అధ్యక్షుడు చంద్రశేఖర్, సాయిలు, సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ జ్యోతిబాపూలే సమాజంలోని అసమానతలను పోగొట్టేందుకు, స్త్రీ పురుషుల మధ్య లింగ వివక్షతను తొలగించేందుకు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటపల్లి మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

కోటపల్లి,మేజర్‌న్యూస్( ఏప్రిల్ 11)

:రంజాన్ పండుగను పుర పురస్కరించుకొని కోటపల్లి మండల కేంద్రంలోని ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కోట్పల్లి మండల కేంద్రంతో పాటు కొత్తపల్లి ఎన్నారం కరీంపూర్ మోతుకుపల్లి బార్వాద్ తదితర గ్రామాలలో ని ఈద్గాల వద్దకు ముస్లిం సోదరులు వెళ్లి సామూహిక ప్రార్థనలు నిర్వహించి నమాజ్ చదివారు. అనంతరం ఈద్గ ల వద్ద ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయాలను కొనసాగిస్తూ హిందూ, ముస్లిం సోదరులు బాయ్ బాయ్ అంటూ ఒకరినొకరు అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.



కోటపల్లి ఈదుగా వద్ద ప్రార్థనల అనంతరం శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లిం, హిందూ సోదరులు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన పీఏసీఎస్ చైర్మెన్ రాందాస్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) : వేసవిలో దాహార్తిని తీర్చుకోవడానికి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని పీఏసీఎస్ చైర్మెన్ బీ.రాందాస్ ముదిరాజ్ అన్నారు. గురువారం హైదర్‌షాకోట్‌లో చలివేంద్రంను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మెన్ రాందాస్ ముదిరాజ్ పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి తాపానికి శరీరం డీ హైడ్రేడ్ అవుతుందని తెలిపారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని, వచ్చిన వారు తప్పకుండా నీటిని స్వీకరించాలన్నారు. లేదంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వివరించారు. నీరు అందుబాటులో లేని వారు ఇలాంటి చలివేంద్రాలను ఆశ్రయించి నీటిని తాగాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పూలేకు నివాళులర్పించిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజాసేవ సంఘం సభ్యులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11): మహాత్మా జ్యోతిరావు పూలే నేటి యువతకు ఆదర్శనీయుడని బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజాసేవ సంఘం సభ్యులు తలారి ప్రేమ్‌కుమార్ అన్నారు. గురువారం పూలే జయంతిని పురస్కరించుకొని కార్పోరేషన్ పరిధిలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతోనే సమాజంలో నెలకొన్న అసమానతలు తొలగిపోతాయని ఆకాంక్షించారన్నారు. ఈ మేరకు విద్య అందరికీ అవసరం అనే నినాదాన్ని ప్రజల్లో గట్టిగా వినిపించి అందరినీ చైతన్యపరిచారని వివరించారు. ఈ కార్యక్రమంలో భోగాల శ్రీనివాస్, దానగట్ట అరుణ్‌కుమార్, అంకం గోపాల్, తలారి రమేష్, గోనె నరేందర్, పెద్దింటి రాములు, మేడ సుధాకర్, విక్కీ, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మాన్ని కాపాడుతా

## –బీజేపీ ఎండోమెంట్ కమిటీ సభ్యులుగా వెంకట్‌రాంరెడ్డి నియామకం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) : భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ సెల్(ధార్మిక పరిషత్) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులుగా చేవెళ్ల మండలం పల్గుట్ట గ్రామానికి చెందిన కేశపల్లి వెంకట్‌రాంరెడ్డిని నియమించి నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని, హిందూ ధర్మాన్ని కాపాడుతా నని తెలిపారు. క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని, సహచర కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీతో పాటు అనుబంధ కమిటీలతో కలిసి చురుకుగా పాల్గొంటానని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారి పక్షాన పోరాడుతానని తెలిపారు. పార్టీని సంస్థాగతంగా ప్రతిష్టపరిచి అన్ని వర్గాల్లో మరింత విస్తరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా అనుసరిస్తున్న విధంగా తెలంగాణ కూడా బీజేపీ ఎండోమెంట్ కమిటీలు కొత్తగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కమిటీలను విస్తరింప చేస్తామన్నారు. నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన పార్టీ పెద్దలకు రుణపడి ఉంటానని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పనిచేస్తానని తెలిపారు.

## ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్న కేసీఆర్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 11): నియోజకవర్గం పరిధిలోని చేవెళ్లలో ఈనెల 13వ తేదీన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు భారీ బహిరంగ సభకు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని మహేశ్వరం నియోజకవర్గ మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పిలుపు ఇచ్చారు. అదే వేదికగా ముఖ్యమంత్రి మీా ఆశీర్వదించి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారీ నుంచి అతి భారీ మెజార్టీతో గెలిపించాలని సబితా కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, సిద్దాల లావణ్య, అర్కల భూపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీను నాయక్, యువజన విభాగం అధ్యక్షులు నాగరాజు, ఇతర కార్పొరేషన్ల కోఆప్షన్ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్
- అంబేద్కర్ జీవిత చరిత్ర కర పత్రాలు ఆవిష్కరణ





చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 11) : మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మహేష్ అన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా గురువారం చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సమాజంలో కుల వివక్ష, అస మానతల నిర్మూలనకు పూలే ఎనలేని కృషి చేశారని, భారతదేశంలో ప్రముఖ సంఘ సంస్కర్తలలో ఒకరిగా గుర్తింపు పొందారన్నారు. బడు గు, బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావుపూలే ఎంతో కృషి చేశారని కొనియాడారు. మహనీయుల సేవలు నేటి తరంతో పాటు, రాబోయే తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. మహనీయుల అడుగజాడల్లో యువత నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర కరపత్రాలు ఆవిష్కరించారు. ఈకార్యక్రమం లో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు గణేష్ తదితరులు ఉన్నారు.

## అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

### ముదిరాజ్ సంఘం తాలుకా ప్రధాన కార్యదర్శి పద్మ అనిల్ ముదిరాజ్



తలకొండపల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11) : అగ్రహారంలో బందీగా ఉన్న అక్షరాన్ని పేదల దరికి చేర్చి అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన మహనీయుడు, సాంఘిక విప్లవ మూర్తి, మహాత్మ జ్యోతిరావు పూలే అని కల్వకుర్తి తాలుకా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ అనిల్ ముదిరాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజాన్ని మార్చాలనే ఆశయంతో అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన మహనీయుడు, సమానత్వానికి బాటలు వేసిన సామాజిక వైతాళికుడు, సావిత్రిబాయి పలేను చదువుల తల్లిగా మార్చి తన ఉద్యమాల్లో భాగం చేసి అట్టడుగు,అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడ్డ ఆమహనీయుడి కృషి చారిత్రాత్మకమైనది. పాఠశాలలు ఏర్పాటు చేసి పేద అనగారిన వర్గాల వారికి చదువు నేర్పి వారి జీవితాల్లో వెలుగు నింపిన దేవుడు అని కొనియడారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాద్యాక్షులు నూకంశ్రీరామ్ ముదిరాజ్, మాజీ మండల అధ్యాక్షులు రొయ్యల యాదయ్య ముదిరాజ్, ఉప్పనమోని తిరుపతి ముదిరాజ్,బోల్ల బాలయ్య ముదిరాజ్, శ్రీకాంత్‌ముదిరాజ్, వెంకటేష్‌ముదిరాజ్,చెన్నకేశవముదిరాజ్, గణేష్‌ముదిరాజ్, శివమువిరాజ్, నవీన్‌ముదిరాజ్, నర్సిహ్మముదిరాజ్, గ్రామ నాయకులు మోహన్‌రెడ్డి, జగతయ్య, మల్లేష్, చెన్నయ్య, జంగయ్య, ముదిరాజ్ సోదరులు తదితరులు పాల్గోన్నారు.

# రంజాన్ పండుగ లౌకికవాదానికి మత సామరస్యానికి ప్రతీక

★ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

★ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి





బాలాపూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 11) : అన్ని సేవలకు మించి మానవసేవే చాటి చెప్పే రంజాన్ పండుగ ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఈద్–ఉల్–ఫితర్ వేడుకలను రాజేందర్ నగర్ నియోజకవర్గం సులేమాన్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ ఇంటికి ముఖ్య అతిథిగా వెళ్లి ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ... ముస్లింలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని అల్లా దీవెనలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రుల అందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని సేవలకు మించి మానవసేవ అత్యుత్తమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు జకాత్ పిత్రా పేరుతో పేదలకు చేసే దానధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేటర్ సిద్ధల మౌనిక శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, శంషాబాద్ మండలం అధ్యక్షులు శేఖర్ యాదవ్, సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఇస్మాయిల్ మైలార్దేవ్పల్లి ధనుంజయ్ విజయ రెడ్డి సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**• మనువాదన్ని ఒడిద్దాం, భారత రాజ్యాంగాన్ని గెలిపిద్దాం**

**• దళిత ప్రజాసంఘాలు**



యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 11): యాలాల మండల కేంద్రంలో దళిత ప్రజా సంఘాలు,ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో యాలాల చావిడి దగ్గర మహాత్మా జ్యోతీరావు పూలె 198 జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మహాత్మా జ్యోతీరావ్ గోవింద్ పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని సతారా గ్రామంలో ఒక మాలి కుటుంబంలో గోవిందరావు చిన్నాభాయి దంపతులకు జన్మించాడు. వీరి వృత్తి ఆనాటి పీష్వా కుటుంబానికి పువ్వులు సరఫరా చేయడం.

ఆ కాలం నాటి సమాజంలోని అసమానతలు,అవిద్య, అజ్ఞానాలకు కులవైషమ్యాలు కారణమని, ముఖ్యంగా ఆనాటి సమాజంలో స్త్రీ వెనుకబాటుతనానికి, అణచివేతకు విద్యా జ్ఞానం లేకపోవడం ప్రధాన కారణం అని గ్రహించి స్త్రీ విద్య కోసం కృషి చేశారు జ్యోతీరావు పూలే సమాజంలోని అసమానతలను పోగొట్టడానికి, అలాగే స్త్రీ, పురుషుల మధ్య లింగ వివక్షతను తొలగించడానికి ఎంతగానో కృషిసేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, యాలాల పిఎసిఎస్ చైర్మన్ గురల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి, దళిత ప్రజాసంఘాల నాయకులు ఉప్పలి మల్కయ్య, కొప్పుల నర్సిములు, మండల సర్పంచులు మధుసూదన్ రెడ్డి, అమరనాథ్ రెడ్డి, బుర్నపురి నర్సిములు,గడ్డం శ్రీనివాస్,మంగలి అశోక్, కరణ్ కోట్ జలీల్ శంకరం లాలప్ప, హైమద్, దూస శేఖర్ ఉప్పలి నర్సిములు మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**• పరిగి ఎమ్మెల్యే టి .రామ్మోహన్ రెడ్డి**



దోమ, మేజర్‌న్యూస్ ( ఎప్రిల్ 11): దోమ మండల కేద్రం లో రంజాన్ పండుగ శుభాకాంక్షలు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను పరిగి నియోజకవర్గంలోని ముస్లిం లందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే నెల రోజులు కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నా రు. ఈ కార్యక్రమం లో యువ నాయకులు డాక్టర్ రితిక్ రెడ్డి, దోమ మండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలివిజయకుమార్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాల డైరెక్టర్ యాదయ్యా గౌడ్, ఈ. రమేష్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ జె.వెంకట య్య, షబ్బీర్, ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దిర్సంపల్లిలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 11): దోమ మండల పరిధిలో ని దిర్సంపల్లి గ్రామం లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. అంబేద్కర్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఏం. వెంకటయ్య, మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం కృషి చేసిన సామాజిక దార్మనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, వారి 195వ జయంతి వేడుకలను విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. సమాజంలో అనగారిన వర్గాల అభ్యున్నతికి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవాతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. కుల, లింగ వివక్షతకు చావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందించాలని, విద్యత ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు.మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగుతాయని భావించి మొదట తన భార్య సావిత్రిబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు సమాజపుననిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఏం. వెంకటయ్య, బాలకృష్ణ, అంజి ,కిష్టయ్య, కుమార్, రాజు, శ్రీనివాస్, పాండు, బాబు, హనుమంతు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూముల కబ్జాలపై ప్రత్యేక దృష్టి

**• ధారూర్ ఫారెస్టు సెక్షన్ అధికారి అరుణ**

యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 11): మండల పరిధిలోని బానాపూర్ గ్రామంలో ఫారెస్ట్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన భూముల కంటే ఎక్కువ సాగు చేసినట్లయితే వాటిని తిరిగి స్వాధీనం చేసుకుంటామని ధారూర్ సెక్షన్ అధికారి అరుణ తెలపిపారు. అడవి భూములపై అప్రమత్తం కబ్జాకు గురైన అటవీ భూములపై రాష్ట్ర సర్కార్ ప్రత్యేక నిఘా పెట్టిందన్నారు. తిరిగి స్వాధీనం చేసుకునేందుకు జిల్లాలో అధిక మొత్తంలో అటవీ భూములు అన్యాక్రాంతమయ్యాయి,ఫారెస్ట్ రేంజ్ అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఈ భూముల సంరక్షణకు చర్యలుమరోవైపు జిల్లాలోని అటవీ ప్రాంత సంరక్షణకు అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. అటవీ భూములు కబ్జాలకు గురికాకుండా ఫెన్సింగ్, కందకాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా అటవీ శాఖ యంత్రాంగం సర్వే.చేస్తుందన్నారు, ప్రస్తుతం భూములు అన్యాక్రాంతమైన ప్రాంతాల్లో తాండూర్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి శంకర్, ఫారెస్ట్ సిబ్బందితో కలిసి ఆ భూములను పరిశీలించారు కబ్జాలకు పాల్పడినట్లు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు, ప్రతిఏటా కొంత అటవీ భూభాగాన్ని దున్నుతూ సాగు భూమిగా మారుస్తూ కబ్జా చేస్తూ వస్తున్నారు అన్నారు,జిల్లా అటవీ శాఖ అధికారి అరుణ, తాండూర్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి శంకర్ ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భూములను పరిశీలిస్తున్న ఫారెస్టు అధికారులు.

# డాక్టర్ సంపత్ కుమార్ నివాసానికి వచ్చిన ఎంపీ రంజిత్ రెడ్డి

**• డాక్టర్ సాబ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ**



డాక్టర్ సంపత్ కుమార్ నివాసానికి వచ్చిన ఎంపీ రంజిత్ రెడ్డి.

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11): తాండూరు పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత ఐన డాక్టర్ సంపత్ కుమార్ నివాసానికి చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి గురువారం నాడు వచ్చారు.పట్టణంలోని చించొల్లి రోడ్డు మార్గంలో ఉన్న డాక్టర్ సంపత్ కుమార్ నివాసానికి చేరుకొని సంపత్ కుమార్ దంపతులతో ఎంపీ రంజిత్ రెడ్డి ముచ్చటించారు.డాక్టర్ సంపత్ కుమార్ సతీమణి ఐన సునీత గతంలో మున్సిపల్ చైర్ పర్సన్ గా పనిచేసిన విషయం తెలిసింది. డాక్టర్ సంపత్ కుమార్ దంపతులతో ఎంపీ రంజిత్ రెడ్డి రాజకీయాల గురించి చర్చించడం తోపాటు ఎంపీ ఎన్నికల ప్రచారం గురించి చర్చించినట్లు తెలుస్తుంది.ఈ ప్రాంతంలో నెలకొని ఉన్న రాజకీయాల తిరుతెన్నుల గురించి డాక్టర్ సంపత్ కుమార్ రంజిత్ రెడ్డికి వివరించారు.ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని,అత్యధిక మెజారిటీ సాదించవచ్చునని ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి పెట్టాలని సంపత్ కుమార్ పేర్కొన్నట్లు తెలుస్తుంది.

## ఘనంగా మాజీ జడ్పీటీసీ చంద్రయ్య వివాహ వార్షికోత్సవం



పెళ్లి రోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న చంద్రయ్య దంపతులు.

పరిగి మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 11): పరిగి మండల మాజీ జడ్పీటీసీ జడ్పీటీసీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పి. చంద్రయ్య వివాహ వార్షికోత్సవం ఘనంగా జరిగాయి. నియోజక వర్గ వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వార, నేరుగా కలిసి పెద్ద సంఖ్యలో చంద్రయ్యకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మరికొందరు నాయకులు చంద్రయ్య, చంద్రమ్మ దంపతులతో కేక్ కట్ చేయించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ పవార్, జిల్లా కార్యదర్శి హన్మంతు ముదిరాజ్, నాయకులు దొర్నాల్ పల్లి యాదయ్య, పాలది శ్రీనివాస్, ఎర్రగడ్డ పల్లి గోపాల్, గనేమోని శ్రీనివాస్, భాను పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**• ఈద్గాల వద్ద భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు**

**• శుభాకాంక్షలు తెలిపిన జడ్పిటిసి సంతోషా రాజు**



బంట్వరాం, మేజర్ న్యూస్(ఎప్రిల్ 11): బంటారం మండలం తొర్మామిడి గ్రామంలో గురువారం పవిత్ర రంజాన్ ను పురస్కరించుకొని ముస్లింలు మసీదులకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. చిన్న పెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నెల రోజులపాటు సాగిన పవిత్ర రంజాన్ మాసం తర్వాత బుధవారం సాయంత్రం నెలవంక కనిపించింది. మసీదులో ముస్లిం సోదరులు నమాజ్ చేశారు. ఈ సందర్భంగా ముస్లింల మత గురువులు రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని అన్నారు. అనంతరం బంటారం జడ్పిటిసి సంతోషరాజు ముస్లిం మత పెద్దలకు, ముస్లిం సోదరులకు, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ఆయా గ్రామాల ముస్లిం మైనార్టీ సోదరులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు నియోజకవర్గంలో పెరిగిపోతున్న

# పార్లమెంట్ ఎన్నికల వేడి

• ప్రజల్లో దూసుకుపోతున్న కమలం ప్రచారం • ప్రెస్మీట్ లకే పరిమితమవుతున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు
• అధికారంలో ఉన్న హస్తం ప్రచారం,పెద్దగా ముందుకు సాగడం లేదు
• కాంగ్రెస్‌లో పెరిగిపోతున్న గ్రూపు రాజకీయాలు • మునుముందు జంప్ జలాని నేతల తీరు వక్రమా..? సక్రమా..?

తాండూరు, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 11)ఃచేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న తాండూరు అసెంబ్లీ నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల వేడి మొదలైంది.ఇప్పటికే ఎన్నికల ప్రచారం కాకా పుట్టిస్తుంది.రాష్ట్ర రాజకీయాల్లోనే ఒక ప్రత్యేకతను సంతరించుకొని ఉన్న తాండూరు సెగ్మెంట్ లోని ప్రజలు ఈ ఎన్నికల్లో ఎవరిని గట్టెక్కిస్తారు,ఎవరిని తొక్కేస్తారు అనే చర్చ అక్కడక్కడ బాగానే సాగుతుంది.చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థులుగా అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నుంచి సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి,బీజేపీ నుంచి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ జడ్పీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.పోటీల్లో ఉన్న ముగ్గురు నేతలు పాత పరిచయ వ్యక్తులుగా కొనసాగిన వారు ఉన్నప్పటికిని ఒక్కొక్కరు ఒక్కో పార్టీ నుంచి పోటీ పడుతున్నారు. నిన్నా మొన్నటి వరకు బీఆర్ఎస్ పార్టీ ఎంపీగా కొనసాగిన రంజిత్ రెడ్డి ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరి టిక్కెట్ తెచ్చుకున్నారు.గతంలో టీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీ గా గెలుపొంది పనిచేసిన కొండా తర్వాత కాంగ్రెస్ లోకి,ఆ తరువాత బీజేపీలోకి చేరి ఇప్పుడు బీజేపీ అభ్యర్థిగా పోటీ పడుతున్నారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ గా పనిచేసిన జ్ఞానేశ్వర్ ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ పడుతున్నారు.రాజకీయాల్లో అటు ఇటు మారుతూ రకరకాల పరిస్థితులు నెలకొని ఉన్న ఈ ఎన్నికల్లో గట్టెక్కాలంటే ఎవరికి వారు విశ్వప్రయత్నాలు చేయవలసిందే. బీజేపీ అభ్యర్థిగా ఉన్నా కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇప్పటికే తాండూరు సెగ్మెంట్‌లో మొదటి దశ ఎన్నికల ప్రచారాన్ని పూర్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో బీజేపీ పార్టీ ప్రజల్లో బాగానే చొచ్చుకుపోతుంది. తాండూరు టౌన్ తోపాటు గ్రామలల్లో బీజేపీ కి పట్టు బాగానే పెరిగిందని చెప్పవచ్చు.ఎంపీ ఎన్నిక అనే వరకు మిగితా పార్టీలకు చెందిన వారు కూడా బీజేపీ పార్టీకి ఓటు వేద్దామనే ఆలోచనకు వస్తున్నట్లు తెలుస్తుంది.దేశ భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ న్యాయకత్వం కోసం బీజేపీ ని మరోసారి గెలిపించాలని కొండా తనదైన శైలిలో ప్రచారాన్ని సాగిస్తున్నారు.అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రచారం అందనంత దూరంలో ఉన్నదని చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీలో ఇక్కడ గ్రూపులు నెలకొనడం,బీఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలు కొందరు కాంగ్రెస్ లోకి రావడంతో రచ్చరచ్చ సాగుతుంది.ఇటీవలనే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెద్ద రచ్చ జరిగిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గెలుపుకోసం పనిచేయని వారు కొందరు ఇప్పుడు ఎమ్మెల్యే ని అంటి పెట్టుకొని ఉండడం, ఎమ్మెల్యే గెలుపుకోసం బాగా పనిచేసిన వారిని దూరంగా పెట్టడంతో అక్కడక్కడ గ్రూపులు నెలకొన్నాయి.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అభివృద్ధి పనుల కోసం పెద్దగా దృష్టి పెట్టడం లేదని, అనుకున్నంత మేరకు ఎక్కడా అభివృద్ధి జరగడం లేదని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు సరిగ్గా నెరవేరడం లేదని ప్రజల్లో విమర్శలు వస్తున్నాయి.ప్రస్తుతం ఎండాకాలం కావడంతో అనేక గ్రామాలలోని ప్రజలు దాహార్తితో అలమటించిపోతున్నారు. ఈ సమస్యలన్నీ ఎన్నికల్లో వ్యతిరేకమైన మార్పును నెలకొంటుందని అక్కడక్కడ పలువురు చర్చించుకుంటున్నారు.పక్క నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే నే ముఖ్యమంత్రి గా ఉన్నప్పటికిని తాండూరుకు అదనపు నిధులు రాలేకపోతున్నాయని విమర్శలు ఉన్నాయి. ఇక బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రచారం పెద్దగా కనిపించడం లేదు.బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నేతలు తాండూరు టౌన్‌లోని మాజీ ఎమ్మెల్యే ఇంట్లో అప్పుడప్పుడు ప్రెస్మీట్‌లు పెట్టి చేతులు దులుపుకుం టున్నారు. సిట్టింగ్ ఎంపీ గా ఉన్న రంజిత్ రెడ్డికి పార్టీ బలం తప్పిస్తే నేతల్లో,ప్రజల్లో ఇక్కడ పెద్దగా అండా లేదని చెప్పవచ్చు.ఎంపీగా ఉన్నప్పుడు ఆయనను జోకే ఇద్దరు, ముగ్గురు నేతలకు పనులు చేసారే తప్పా మిగతా వారిని పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి.త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీ ఎన్ని ఓట్లు సాధిస్తుందో,ఆ సాధింపు కోసం పార్టీ నేతల కృషి ఎలా ఉంటుందో అని ఇప్పుడే చర్చ సాగుతుంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎంతో కృషి,పట్టుదలతో ఉంటూ విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేస్తూ ఓట్లను సాధించారు.తమతమకు ఉన్న క్యాడర్‌ను ప్రత్యేకంగా పోషిస్తూ తమతమ గెలుపు కోసం కృషి చేసుకున్నారు. ఇప్పుడు జరిగే ఎన్నికల్లో ఆ పరిస్థితి ఉంటుందా,పట్టుదలతో పనిచేస్తారా అనేది వేచి చూడాలి అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లు ఈ ఎన్నికల్లో అయ పార్టీల అభ్యర్థులకు ఎన్నెన్ని వస్తాయని లేక నేతలే ఆయా పార్టీల అభ్యర్థుల కొంపలు ముంచుతారా అనేది ఓట్ల సాధింపును బట్టు బట్టబయలు కానున్నది. ఇప్పుడిప్పుడే పార్లమెంట్ ఎన్నికల వేడి మొదలు కావడంతో మునుముందు సెకండ్ క్యాడర్ లీడర్ ఎవరు,ఎక్కడ మారుతారు,ప్రజలు ఎవరి వైపు మొగ్గ చూపుతారు అనేది వేచి చూడవలసిందే.

## మహాత్మ జ్యోతిరావు పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

• జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి వెల్లడి • ఎస్పీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ఎస్పీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్11)ఃమహాత్మ జ్యోతిరావు పూలనే అందరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే జన్మదినం సందర్భంగా గురువారం ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కొరకు, మహిళలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి అనేకమన్నారు.పూలే మరియు ఆయన భార్య భారతదేశంలో మహిళల విద్యకు మార్గదర్శకులు అని తెలిపారు.అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం, వారికీ విద్యను అందించడం కొరకు పూలే అహర్నిశలు కష్టపడటం జరిగిందన్నారు.నేటి యువతరం పూలే గురించి తెలుసుకుని ఆయన అడుగుజాడలలో నడవాలని ఆయన తె లిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ వీరేష్,ఎస్బీ సీఐ రాజు,ఆర్ఐ డేవిడ్,ఆర్ ఎస్ఐలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు



పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు.

కోటపల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11):కోటపల్లి మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. గురువారం కోటపల్లి మండల కేంద్రంలో పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పూలే నాడు కుల రహిత సమాజం ఏర్పడాలని, బలహీన వర్గాల ప్రజల కు విద్యని బోధించడం జరిగిందన్నారు. తన భార్యకు విద్య నేర్పి తన ద్వారా లకు విద్యను నేర్పేందుకు ఎంతో కృషి చేశారన్నారు. పూలే ఎన్నో పాఠశాలలను నెలకొల్పి పేద విద్యార్థులకు విద్యను అందించారన్నారు. బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందాలని కృషి చేశారు. బాల్య వివాహాల నిర్మూలన, వితంతువులకు మళ్లీ పెళ్లి చేయడం, బాలికలకు విద్య నేర్పించడం ఇలా ఎన్నో సంస్కరణలను చేసిన మహానుభావుడు అని గుర్తు చేశారు. నేటి సమాజం వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, చంద్రయ్య,శ్రీనివాస్ గుప్తా, కావలి అనంతయ్య, ఉప్పరి రమేష్, దినేష్, ఇక్బాల్, దిలీప్, అమర్ రాజ్, రాజు, మోహిష్, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శప్రాయుడు

• జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి
• కలెక్టరేట్‌లో ఘణంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు



కలెక్టరేట్‌లోని జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్,తదితరులు.

వికారాబాద్ ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్11)ః బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్య కోసం పాటుపడిన జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన మహత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సామాజిక కార్యకర్త, మేధావి, కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారిలో ఆత్మ స్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేశారని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారత దేశంలో మహిళలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించి విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషి చేశారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, బిసిడిఓ కే.ఉపేందర్, ఎ.ఓ అమరేందర్ కృష్ణ,ఏబిసిడిఓ, భీమరాజు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ కలెక్టరేట్, బి.సి వెల్ఫేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి రైతు హరిగోస...

• బోరు బావి ఎండిపోవడంతో దిక్కుతోచని వైనం
• తను కౌలు వేసుకున్న ముడెకరాల వరి పొలం ఎండిపోయింది • వరి రైతు చుక్క చంద్రయ్య వెల్లడి



పెద్దేముల్,మేజర్‌న్యూస్ (ఏప్రిల్11)ః పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో వరి రైతు హరిగోస పడుతున్నాడు. జనగాం గ్రామానికి చెందిన చుక్క చంద్రయ్య కౌలుకు మూడెకరాలు 40,000 వేయిల రూపాయలు ఇచ్చి వేసుకున్నాడు. ట్రాక్టర్, లేబరు అడుగు మందులు ఇలా అన్నీ కలిపి మూడు ఎకరాలకు మొత్తం సుమారు ఒక లక్ష రూపాయలు ఖర్చు అయినాయి. తీరా ఇప్పుడు చూస్తే బోరుబావిలో నీరు ఎండిపోయింది.దీంతో తన మూడు ఎకరాల వరి పొలం ఎండి పోయింది. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో కోటపల్లి ప్రాజెక్టు నీరు విడిపించుకున్న గాని అట్టి నీరు తన పొలం వరకు వొచ్చే పరిస్థితి లేదు.ఆ రైతు ఏం చెయ్యాలో తోచక దిక్కు తోచని స్థితిలో ఉన్నాడు. ఇదే కోవలో ఇంకొంత మంది రైతులు కుడా ఉన్నారు. వారందరిని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# వికారాబాద్ కాంగ్రెస్‌లో మరోసారి భగ్గుమన్న వర్గ భేదాలు

● కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి- మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త చిగుళ్లపల్లి రమేష్ కుమార్‌ల మధ్య మాటల యుద్ధం.. ● తారా స్థాయికి చేరిన వర్గ విబేధాలు



వికారాబాద్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 11)ః వికారాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీలో రోజు రోజుకు విబేధాలు తారాస్థాయికి చేరుతున్నాయి. గత కొన్ని రోజుల నుండి పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి- మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్‌ల మధ్య ప్రోటోకాల్ విషయంలో తరుచుగా ఇద్దరి మధ్య విబేధాలు మొదలైనాయి. ఈ విబేధాల పంచాయతీ పలు సార్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్దకు కూడా వెళ్లినట్లు సమాచారం. దీంతో స్పీకర్‌తో పాటు పలువురు పార్టీ సీనియర్ నాయకులు ఇద్దరికి సర్ది చెప్పే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. కాని ఈ మధ్య కాలంలో జరిగిన వివిధ సమావేశాలలో ప్రొటోకాల్ సమస్య అడ్డు రావడంతో ఇద్దరి మధ్య విబేధాలు రోజు రోజుకు రెట్టింపు అయ్యాయి. దీంతో వికారాబాద్ కాంగ్రెస్‌లో సుధాకర్ రెడ్డి- చైర్‌పర్సన్ మంజుల రమేష్‌లు రెండు గ్రూపులుగా విడిపోయారు. కొన్ని రోజుల నుండి రెండు గ్రూప్‌ల మధ్య అంతర్గతంగా రాజకీయ పరిణామాల జరిగినట్లు తెలుస్తుంది. తాజాగా గురువారం రంజాన్ వేడుకల్లో భాగంగా ఆలంపల్లిలోని ఓ కాంగ్రెస్ సీనియర్ నాయకుడి ఇంటికి పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త రమేష్ కుమార్‌లు వేరు వేరుగా వెళ్లి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. అయితే అక్కడ వీరి ఇద్దరికి మాటల యుద్ధం జరిగినట్లు తెలుస్తుంది. బుధవారం పట్టణంలోని ఈద్గాల వద్దకు తమకు ఎలాంటి సమచారం ఇవ్వకుండా ఎలా వెళ్తారని రమేష్ కుమార్‌పై ఫైర్ అయినట్లు తెలుస్తుంది. ఈ విషయమై ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగి గొడవ స్థారా స్థాయికి చేరగా నువ్వెంతా.. అంటే నువ్వెంతా.. అంటూ గొడవ పడినట్లు సమాచారం. వీరి ఇద్దరి మధ్య మాట యుద్ధం జరగడంతో రంజాన్ వేళ పట్టణంలో హాట్ టాఫిక్‌గా మారింది. వికారాబాద్ పట్టణంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ కొనసాగుతుంది. మున్ముందు వీరి మధ్య విబేధాలు ఇంకా తారా స్థాయికి చేరే అవకాశాలు మెండుగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు

● ఈద్గాలో కిక్కిరేసిన ముస్లిం సోదరులు
● పోలీసులు భారీ బందోబస్తు
● పాల్గొన్న తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 11)ః పవిత్ర రంజాన్ పర్వదినాని పురస్కరించుకొని చంగేస్పూర్ ఈద్గా లో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గురువారం ఈద్గా వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా తాండూర్ శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ ప ర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. తాండూర్ రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్సై విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, ఈద్గా అధ్యక్షులు యూసుఫ్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ పసి హోద్దిన్, నసిరుద్దీన్, కైసర్, కే టి సి ముస్లిం సోదరులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్



ప్రార్థనలు చేస్తున్న ముస్లీం సోధరులు

# ఎండోమెంట్ సెల్ రాష్ట్రకమిటీ సభ్యులుగా పాలకుర్తి శేశగిరి రావు నియామకం

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11)ః బారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ సెల్ రాష్ట్రకమిటీ (ధార్మికపరిషత్) తెలంగాణ రాష్ట్రకమిటీ సభ్యులుగా పాలకుర్తి శేశగిరి రావును నియమిస్తూ గురువారం కన్వీనర్ సూర్యప్రకాష్ అన్నావజుఝల నియామక పత్రాన్ని జారీచేయగా, మాజి ఎమ్మెల్సీ రామచందర్ రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శేశగిరి రావు మాట్లాడుతూ.. తనకు భాధ్యతలను అప్పగించినందుకు బీజేపీ పార్టీ ఎండోమెంట్ సెల్ రాష్ట్రకార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతను తెలియజేశారు.



శేశగిరి రావుకు నియామకపత్రాన్ని అందిస్తున్న మాజి ఎమ్మెల్సీ రామచందర్ రావు

# శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పట్నం

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11): కొడంగల్ శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి 44వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి గురువారం స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టం రథోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు మాజీ ఎమ్మెల్యేకు శాలు వాలతో సన్మానించారు. అనంతరం ఆలయ పురోహితులు తీర్థ ప్రసాదాలు అంది ంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కోట్ల యాదగిరి, మహేందర్‌రెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతివనం పార్కులో మార్నింగ్ వాకర్స్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం



శాంతివనం పార్కులో మార్నింగ్ వాకర్స్తో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11)ః మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేడిపల్లి శాంతివనం పార్కులో టీపిసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ ,స్థానిక నాయకులతో మార్నింగ్ వాకర్స్ తో గురువారం ఉదయం శాంతివనం పార్కులో వాకింగ్ చేస్తూ పార్కు వేధికగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సి ఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా ప్రజా ప్రభుత్వంను గతంలో ఆదరించినట్లే మళ్ళీ ఆదరించి సునితా మహేందర్ రెడ్డి కి హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు వజ్రేష్ యాదవ్ . సునీత మహేందర్ రెడ్డి సహకారంతో సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జంట కార్పోరేషన్ల కాంగ్రెస్ నాయకులు వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు

● భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు



పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 11)ః మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాల వద్ద మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆలింగణం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మత పెద్దలు మాట్లాడుతూ.. అల్లా ప్రతి ఒక్కరికి అండగా ఉండాలని అన్నారు జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ రంజాన్ నుంచి ప్రతి ముస్లిం కుటుంబంలో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు నింపాలని అల్లాను కోరినట్లు తెలిపారు.

# మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలి

**● అణగారిన వర్గాల ఆశజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే**



జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11)ః సమసమాజ నిర్మాత స్ఫూర్తి కుడు మహాత్మా జ్యోతిరావుపూలె అని బీసి సంఘ నాయకులు పాశం రాజు యాదవ్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకొని మేడిపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ సంఘం నాయకులు పాశం రాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ నేటి యువతరం మహనీయుల అడుగుజాడల్లో నడవడంతో పాటు విద్యను అభ్యసిస్తూనే సమాజంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలలో ఉన్నా సాంఘిక దురాచారాలను అంతమొస్తుంది బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాధికారం వైపు మళ్లిస్తూ అంబేద్కర్ పూలే ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. దళితులు, అణగారిన వర్గాల ప్రజలు సంఘటితమై తమ హక్కుల సాధనకు బలమైన ప్రజా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరముందన్నారు.

దళితులు అక్షరాస్యులైతేనే తమ హక్కులు సాధించుకోగలుగుతారని. ఏజాతి అభివృద్ధి కైనా విద్య ముఖ్యమని అన్నారు. అణగారిన వర్గాలకు అక్షరజ్ఞానం నేర్పిన మహోన్నత వ్యక్తి మహాత్మ పూలె అని అన్నారు. భారతదేశానికి సరికొత్త సామాజిక విప వాన్ని అందించిన మాహానుబావుడని, అంబేద్కర్ స్వయంగా పూలెను ఆదర్శ వంతుడని ప్రకటించాడని చెప్పారు.

ఆనాటి సమాజంలో పెచ్చరిల్లుతున్న అరాచకాలను లకు జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొని స్వయంగా తన భార్య సావిత్రిబాయిని చదివించి భారతదేశానికి ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలిని చేశాడని పేర్కొ న్నారు. అటువంటి మహనీయుని మార్గంలో అందరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకులు సుక్క దయానంద్, మండల అధ్యక్షులు బండారు సాయి.పాశం సత్యం యాదవ్, తవిటి ప్రశాంత్ ముదిరాజ్. చిందం రామస్వామి,సంపత్, కూతాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం సతీమణి



శ్రీ వేంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న సీఎం సతీమణి గీతారెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11): పేదల తిరుపతిగా పేరొందిన శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టం రథోత్సవంలో ఆమె పాల్గొనగా ఆలయ ధర్మకర్తలు, పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. శ్రీ వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించగా పురోహితులు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే నందారం సూర్యనారాయణ సతీమణి నందారం అనురాధ, ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్‌గుప్త, నందారం రత్నం, నందారం రాజేందర్, నందారం ప్రశాంత్, పురోహితులు, భక్తులు పాల్గొన్నారు.

# యువత అడుగులు కమలం వైపు

**● బీజేపీలో భారీ చేరికలు**

**● బిజెపిలో చేరిన దేవనూరు మాజీ సర్పంచ్ శివకుమార్**

యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 11)ః మండల పరిధిలోని గురువారం దేవనూర్,గోరేపల్లి గ్రామం నుంచి బిజెపిలోకి వివిధ పార్టీల నుంచి భారీ చేరికలు కొనసాగుతున్నాయి. దేవనూర్ బిఆర్ఎస్ నాయకుడు మాజీ సర్పంచ్ శివకుమార్ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో బీజేపీ చేరారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంపై నమ్మకంతో యువత బిజెపి వైపు అడుగులు వేస్తుంది దేశంలో నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు చేరుతున్నారు వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ప్రపంచ దేశాలు భారతదేశంలో మూడోసారి హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు,బీజేపీ మండల అధ్యక్షులు జంగం యాదగిరి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవనూర్, గోరేపల్లి గ్రామలకు చెందిన యూవకులు తాజా మాజీ సర్పంచ్ ఆకుల శివ కుమార్,మాజీ సర్పంచ్ బూదప్ప దేవనూర్ గ్రామానికి



చెందిన వివిధ పార్టీల నుండి 30 మంది కార్యకర్తలు బీజేపీ పార్టీలో చేరికలు అందరి ప్రధాన లక్ష్యం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు మూడోసారి నరేంద్రమోడీ సారి ప్రధానమంత్రి చేయడం కొరకు సంసిద్ధులమై ఉన్నారని వ్యక్తపరిచినారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు జి అరుణ్ కుమార్, కే. కాశీనాథ్, మధు గౌడ్, బూత్ అధ్యక్షులు గోవర్ధన్ గౌడ్, నరెందర్ గౌడ్, నాయకులు శంకర్ రెడ్డి రాఘవేందర్ పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు



ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11): పవిత్రంగా భావించే రంజాన్ పండగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గురువారం కొడంగల్ మండలంలోని పెద్దనందిగామ గ్రామంలో మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు...

**● భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు**



యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 11)ః మండల పరిధిలో పలు గ్రామాలలో సర్వమతాల ఐక్యతకు ప్రతీకగా రంజాన్ పర్వదినం వేడుకలు జుంటుపల్లి, అగ్గనూర్ దేవనూర్, ముదయిపేట్, రాస్నం తదితర గ్రామాలలో మైనార్టీ సోదరులు ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు ఖురాన్ ప్రవచనాలు వినిపించారు.రంజాన్ నెల అంటేనే పవిత్రమైన ప్రేమకు, మానవత విలువలకు గుర్తింపు పొందిన మాసంగా భావించి ప్రతి మైనార్టీ భక్తి



శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్ష చేసి శాంతియుతమైన సుఖజీవితం ఇవ్వమని అల్లాను వేడుకున్నారుఎమ్మెల్యే సోదరుడు బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తనకు రాజకీయంగా అండదండగా ఉన్న ముస్లింలపై ప్రత్యేక అభిమానం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందన్నారు.అల్లా దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నారు.ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి, యాలాల పిఎస్ఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా,కే,హన్మంత్ ముదిరాజ్, నాగయ్య,అశోక్,తదితరులు కలిసి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపీ ఎన్నికలకు సిద్ధం

**● నేడు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం**

**● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్**



పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 11ః పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ నేటి నుంచి ఎన్నికల ప్రచారం మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు నేడు జరిగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బందే నవాజ్ దర్గాని దర్శించుకున్న మొగలయ్య గౌడ్

దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 11)ః వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలలో గెలిస్తే గుల్బర్గాలోని బందే నవాజ్ దర్గాని దర్శించుకుంటానని మొక్కిన దోమ మండలం మల్లెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమొగలయ్య గౌడ్ కోరిక మేరకు దర్గాకు వెళ్లి దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాబర్ తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ పవిత్రమైంది : దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 11)ః అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ అని దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె. రాజిరెడ్డి అన్నారు. రంజాన్ సందర్భంగా దోమ మండల కేంద్రంలో ఆయన మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య,మాజీ ఎంపిపి రాజగోపాల్ చారి,తెరాస పార్టీ అధ్యక్షుడు గోపాల్ గౌడ్, లతో కలిసి ముస్లిం సోదరులకు శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప వాస దిక్షల్తో నెల రోజుల పాటు నియమాలతో ముస్లిం సోదరులు పవిత్రంగా పాటిస్తారని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ ఖాజా పాషా,బుచ్చయ్య, డప్పు రమేష్, అనంతయ్య,తదితరుల పాల్గోన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు

● ప్రజలందరినీ అల్లా చల్లంగా చూడాలి

● కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి బిఆర్ఎస్ జిల్లా నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11) :ముస్లింల అత్యంత పవిత్ర పర్వదినం రంజాన్ వేడుకలు షామీర్ పేట లో గురువారం ఈద్గా వద్ద ఘనంగా నిర్వహించారు. ముస్లింలు చిన్న, పెద్ద నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బీఆరెస్ జిల్లా నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందరు నిష్ఠ నియమాలతో ఉపవాసాలు ఉన్నారని,అదే తరహాలో మానవత్వపు విలువలను కాపాడాలని, మత పెద్దలు కోరారు. అల్లా కృప అందరికి కలుగాలని వారు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి బిఆర్ఎస్ జిల్లా నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం ఉపవాసాలతో, పుణ్య ఫలం తో పాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని అన్నారు. ఈ మాసం లో పేద ప్రజల అవసరాలు గుర్తించి వారికి సహాయం చేయాలని అన్నారు. ప్రార్థనలు ముగిశాక ఈద్గా లో పలువురు వివిధ పార్టీల నేతలు ముస్లిం సోదరులకు అలాయ్ బలాయ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో అఫ్జల్ ఖాన్ తో పాటు మసీదు సదర్ యూసుఫ్, నాయకులు మహ్మద్ ముజీబుద్దీన్, మతీన్, చాంద్ పాషా, షఫీయోద్దీన్, నజమ్, మహ్మద్ ఇర్ఫాన్, ఉమ్మర్ , సమీయోద్దీన్, నిసార్ అహ్మద్ ఖాన్, ఇస్మాయిల్ ఖాన్ అహ్మద్ పాషా, ఇలియాస్, అజ్మత్, ఉబేద్,నాసర్ అలీ,ఆజం, ఫారూఖ్, నాయకులు మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మండల అధ్యక్షులు విలాసాగరం సుదర్శన్, దపుసాయి బాబా, డి మైసయ్య మహేందర్ యాదవ్, భద్రి, జి శ్రీనివాస్ రెడ్డి, సునీల్ రెడ్డి, ఆనంద్, దూడల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పూలే..అంబేద్కర్ ఆశయ సాధనకు పోరాడుతాం

● మహాత్మా జ్యోతిరావు పూలే 197 జయంతి వేడుకలు

● జ్యోతి రావు పూలే విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం



కీసర, మేజర్ న్యూస్: దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో అంబేద్కర్ విగ్రహము (చైతన్య భూమి) వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ముదిరాజ్ సంఘం మరియు మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషిచేసిన సామాజిక సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మహిళా మహిలోద్ధరణకు మార్గదర్శి.. నిత్య స్ఫూర్తి ప్రదాత, అంబేద్కర్ ఆశయ సాధనలో ఆయన సామాజిక గురువు అని కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఇదే మా మనస్సుమాంజలి అని నివాళు లర్పించారు. కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు మేడ్చల్ జిల్లా నాయకులు గుజ్జుక పరశురాం, ఆర్ జి కే కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈగ రాజు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుజ్జుక నర్మద, ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి ఉల్లి సురేష్, మాల సంఘం ప్రధాన కార్యదర్శి సనాది సాయిబాబు, ముదిరాజ్ సంఘం, మాల సంఘం సభ్యులు వెంకటయ్య , పాలడుగుల చంద్రమౌళి, రాధాకృష్ణ, రంగయ్య, శంకరయ్య, అంజిరెడ్డి, రాములు, మహేందర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుడు క్రాంతి జీవితంలో వెలుగు నింపిన వైయస్ రెడ్డి ట్రస్ట్

● కాలు పోయి జీవనోపాధికి ఇబ్బంది పడుతున్న క్రాంతి కుమార్‌కు చెరుకు మిషన్ అందజేత ● ఏ సమస్య అయినా మీ కుటుంబానికి అండగా ఉంటాం ● ఇద్దరు ఆడపిల్లల చదువుకు భరోసా ● వైయస్సార్, డాక్టర్ కాళీ ప్రసాద్ రావుతో కలిసి చెరుకు మిషన్ ప్రారంభం



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 11):మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘట్కేసర్ పట్టణానికి చెందిన క్రాంతి (వికలాంగుడు) సహాయం కొరకు రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డిని అడగగానే వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చెరుకు మిషను అందజేశారు. గురువారం బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావుతో కలిసి చెరుకు మిషను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలు కోల్పోయి కుటుంబాన్ని పోషించలేక జీవనోపాధికి ఇబ్బంది పడుతున్నారని సహాయం కొరకు అడగగానే వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చెరుకు మిషను అందజేశామని, వారి కుటుంబానికి ఇతర ఏ సమస్యలు ఏర్పడిన తన దృష్టికి తీసుకురావాలని ఇద్దరు ఆడపిల్లల చదువుకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మారావు, మాజీ ఉపసర్పంచ్ మాయ నరేష్, మాజీ వార్డు సభ్యులు మల్లేష్, రామచందర్, నాయకులు సదానంద రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శివ నాయక్, విక్రాంత్ రెడ్డి, సామాజిక కార్యకర్త జీవన్ రెడ్డి, వైయస్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు కాసుల వెంకటేష్ గౌడ్, చిలకమర్రి రాఘవులు, వీరారెడ్డి, బాబు కుమార్, అనిల్ గౌడ్,గుమ్మడి ప్రవీణ్ చీమల భాను యాదవ్, అశోక్ గౌడ్, శివగల భాను, క్రాంతి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11) : నేడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం తూముకుంటలోని మొగుళ్ళ వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉన్నదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... ఉమ్మడి శామీర్‌పేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,టిపిసిసి అధికార ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిషత్ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. కావున శామీర్‌పేట మండల గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, ఎంపిటిసిలు మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకురాలు, కార్యకర్తలు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

# పీర్జాదిగూడలో ఘనంగా రంజాన్ వేడుకలు



ఈద్గా వద్ద ప్రార్థనలలో మేయర్, డిప్యూటీ మేయర్.

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11): రంజాన్ మాస పర్వదినాన్ని పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఈద్గాలో నిర్వ హించిన ప్రత్యేక ప్రార్ధనలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల మాసం క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ఎమ, క్షమ, దయ, ఉపకారం, సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ ఆధ్యాత్మిక చింతనతో ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలు చేస్తుంటారన్నారు. తెలంగాణ సమాజం గంగా, జామునా తహజీబ్ మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ముస్లింలు తమ ఉపవాస దీక్షలు విరమించి భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో పలువురు కార్పొరేటర్లు, కో- అపస్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# బొంపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 11): దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామములో పవిత్ర రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం స్థానిక ఈద్గా ఆవరణలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన అనంతరం అలాయ్ బలయ్ తో హిందూవులు, ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కుల మతాలకు అతీతంగా రంజాన్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, మాజీ ఎంపీటీసీ వెంకట్, మాజీ సర్పంచ్ కోళ్ల సురేష్, గ్రామ పెద్దలు నర్సింహ రెడ్డి,అంతిరెడ్డి, శేఖర్, బాల్ రాజు, బెస్తసతయ్య,రామన్న మాదిగ, మైనారిటీల సోదరులు బాబర్,షెఫీ,షేరఖాన్,మొయిజ్, హైమద్, బషీర్,ఇంతియాజ్, ముబెర్, తదితరులు పాల్గొన్నారు.

# బొంపల్లిలో భక్తిశ్రద్ధలతో బొడ్రాయి, హనుమాన్ దేవాలయ వార్షికోత్సం

● బోనాలతో నైవేద్యాలు సమర్పించిన భక్తులు



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 11): దోమమండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో బొడ్రాయి, హనుమాన్ దేవాలయ మూడోవ వార్షికోత్సవ వేడుకలను గురువారం గ్రామస్తులు భక్తీశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా హనుమాన్ దేవాలయంలో పూజలు చేసిన భక్తులు.. తదనంతరం బొడ్రాయికి పూజలు చేశారు. అనంతరం డప్పుచప్పుళ్లతో బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి నైవేద్యాలతో సమర్చించి మొక్కులు తీర్చుకున్నారు. సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వరాలు, సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.